# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.13.12.2024.

**<u>స్వర్ణాంధ్ర@2047 విజన్ కార్యక్రమము బందోబస్త్ ను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర డి.జి.పి. శ్రీ సి.హెచ్ ద్వారకా తిరుమలరావు ఐ.పి.ఎస్.గారు.</u>**

**అదునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని బందోబస్తు నిర్వహణపై డి.జి.పి. గారికి వివరించిన ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు**

విజయవాడ ఇందిరా గాంధి మున్సిపల్ స్టేడియం నందు ది 13.12.2024 వ తేదీన జరిగిన స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు, ఇతర మినిస్టర్లు, ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు మరియు అధిక సంఖ్యలో ప్రముఖులు, ప్రజలు పాల్గొంటున్న నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.యస్ గారి నేతృత్వంలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అత్యంత పకడ్బందీగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ బందోబస్త్ నందు శాంతి భద్రతల నేపధ్యంలో స్టేడియంలోనికి వెళ్ళు వారిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత మాత్రమే లోనికి పంపడం జరిగింది. అదేవిధంగా అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుని ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా వచ్చిన వారికి కేటాయించిన ప్రదేశాలలో కూర్చునే విధంగా చేయడం జరిగింది. అదేవిధంగా ట్రాఫ్ఫిక్ పరంగా ముఖ్య ప్రాంతాలలో మరియు ముఖ్య జంక్షన్ లలో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా ఉండేందుకు మరియు కార్యక్రమానికి విచ్చేసిన వారి వాహనాలను నిర్ణీత ప్రదేశాలలో పార్క్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా బందోబస్తు ఏర్పాట్లలో సిబ్బంది ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని అధికారులు స్వయంగా పర్యవేక్షించడం జరిగింది.

పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు వినూత్నంగా లైవ్ డ్రోన్ కెమెరాలు ఆధునాతన కెమెరాల ద్వారా పూర్తి కార్యక్రమాన్ని స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) ద్వారా పర్యవేక్షిస్తూ బందోబస్తు నిర్వహణలో ఎప్పటికప్పుడు అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర డి.జి.పి.శ్రీ సి.హెచ్ ద్వారకా తిరుమలరావు ఐ.పి.ఎస్.గారు స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమ బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ క్రమంలో స్టేడియం పరిసర ప్రాంతాలను పరిశీలించి అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) నుండి పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్ళింపులు, రూట్ బందోబస్తు, ట్రాఫిక్ బందోబస్తు స్టేడియం పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బందోబస్తు గురించి నగర పోలీస్ కమీషనర్ గారు వివరించగా డి.జి.పి గారు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను అభినంధించారు మరియు టెక్నాలజీని వినియోగించుకుని స్మార్ట్ గా మరియు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినందుకు పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర డి.జి.పి.శ్రీ సి.హెచ్ ద్వారకా తిరుమలరావు ఐ.పి.ఎస్.గారితో పాటు, పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, ఐ.జి.లు శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్ గారు, శ్రీ రవి ప్రకాష్ ఐ.పి.ఎస్.గారు, డి.ఐ.జి.లు శ్రీ గోపినాద్ జెట్టి ఐ.పి.ఎస్.గారు, శ్రీ సి.హెచ్. విజయరావు ఐ.పి.ఎస్.గారు, కమాండెంట్ శ్రీ కే.వి.మురళీకృష్ణ ఐ.పి.ఎస్.గారు, శ్రీమతి మల్లికా గార్గ్ ఐ.పి.ఎస్.గారు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

* * *